ఈనాడు ప్రతిభ

◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net

విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

మాదిరి ప్రశ్నలు — ఇండియన్ పాలిటీ

✦ రాజ్యాంగంలోని 6వ భాగంలో పేర్కొన్న వివరాల ప్రకారం రాష్ట్ర కార్యనిర్వాహక శాఖలో అంతర్భాగంగా ఎవరు ఉంటారు?
జ: గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రిమండలి, అడ్వకేట్ జనరల్

✦ రాజ్యాంగంలోని 6వ భాగంలో 'రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ' గురించి వివరణ ఎక్కడ ఉంది?
జ: ఆర్టికల్స్, 168 నుంచి 212

✦ రాజ్యాంగంలోని 6వ భాగంలో పేర్కొన్న విధంగా రాష్ట్రశాసన నిర్మాణ శాఖలో అంతర్భాగంగా ఎవరుంటారు?
జ: గవర్నర్, విధాన సభ, విధాన పరిషత్

✦ రాజ్యాంగంలోని 6వ భాగంలో పేర్కొన్న విధంగా శాసనసభ సమావేశాలు లేని సమయంలో ప్రజాసంక్షేమం కోసం ముఖ్యమంత్రి నేతృత్వంలోని రాష్ట్రమంత్రిమండలి సిఫార్సుల మేరకు రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం గవర్నర్ 'ఆర్డినెన్స్'ను జారీ చేస్తారు?
జ: ఆర్టికల్, 123

✦ రాజ్యాంగంలోని 6వ భాగంలో 'రాష్ట్ర న్యాయశాఖ' గురించి వివరణ ఎక్కడ ఉంది?
జ: ఆర్టికల్స్ 214 నుంచి 232

✦ రాజ్యాంగంలో 6వ భాగంలో పేర్కొన్న 'రాష్ట్ర అత్యున్నత న్యాయ స్థానం' హైకోర్టుకు న్యాయమూర్తులను ఎవరు నియమిస్తారు?
జ: రాష్ట్రపతి

✦ రాజ్యాంగంలోని 6వ భాగంలో పేర్కొన్న 'దిగువ న్యాయ స్థానాలు' (సబార్డినేట్ కోర్టు)ల గురించి వివరణ ఎక్కడ ఉంది?
జ: ఆర్టికల్స్ 233 నుంచి 237

✦ రాజ్యాంగంలోని 6వ భాగంలో పేర్కొన్న 'సబార్డినేట్ న్యాయస్థానాలకు' న్యాయమూర్తులను ఎవరు నియమిస్తారు?
జ: గవర్నర్


దరఖాస్తు చేశారా?



☛ ఎస్ఎస్సీ- 1,748 జూనియర్ ఇంజినీర్ ఉద్యోగాలు
చివరి తేదీ: 22.09.2026

☛ ఎస్ఈసీఐఎల్‌లో మేనేజీరియల్ ఖాళీలు
చివరి తేదీ: 23.09.2026

Applications of Trigonometry



Multiple Choice Questions.

1. If the ratio of the height of a vertical tower to the length of its shadow on the ground is $1 : \sqrt{3}$, what is the angle of elevation of the source of light?
A) 60° B) 45° C) 30° D) 90°

2. From a point on the ground, 20 m. away from the foot of a vertical tower, the angle of elevation of the top is found to be 60°. Which of the following expressions correctly represents the height (h) of the tower?
A) $h = \frac{20}{\sqrt{3}}$ B) $h = 20\sqrt{3}$ C) $h = 20 + \sqrt{3}$ D) $h = \frac{\sqrt{3}}{20}$

3. An observer of height 1.5 m. is looking at a distant chimney. In the geometric model of this scenario, the horizontal line of sight is drawn from:
A) The ground level directly below the observer
B) A point 1.5 m. vertically above the ground level
C) The top of the chimney down to the ground
D) The midpoint of the chimney's vertical height

4. Consider a vertical cliff and a boat in the sea. As the boat sails directly away from the base of the cliff, how does the angle of depression from the top of the cliff to the boat change?
A) It continuously increases
B) It continuously decreases
C) It remains constant D) It fluctuates up and down

TARGET-2027 10th Class SPECIAL Mathematics


5. From the top of a multi-storeyed building, the angles of depression of the top and bottom of a tall vertical pole are observed to be α and β respectively. Which statement must be true regarding these angles?
A) $\alpha > \beta$ B) $\alpha = \beta$ C) $\alpha < \beta$ D) $\alpha + \beta = 90^\circ$

6. The angle of elevation of the top of a vertical tower from a certain point on the ground is 30°. If the height of the tower is exactly doubled, what happens to the new angle of elevation from that same point?
A) It becomes exactly 60° B) It remains 30°
C) It increases, but it is less than 60°
D) It becomes larger than 60°

7. A flagstaff stands vertically on top of a tower. From a point on the ground, the angles of elevation of the top and bottom of the flagstaff are α and β respectively. What is the correct structural relationship between these angles?
A) $\alpha = \beta$ B) $\alpha > \beta$ C) $\alpha < \beta$ D) $\alpha + \beta$

For more Concepts


Answers 1-C; 2-B; 3-B; 4-B; 5-C; 6-C; 7-B.



Writer: Dr. T.S.V.S. Suryanarayana Murthy

మెరుగైన భవితకు మేలైన అడుగులు!

గ్రామీణ ముఖచిత్రం నుంచి నియాన్ వెలుగుల నగర సంస్కృతి వైపు భారత్ వేగంగా వేస్తున్న అడుగులకు సజీవ సాక్ష్యమే పట్టణీకరణ. ఇది కేవలం పల్లెల నుంచి పట్టణాలకు మారే జనాభా ప్రవాహం మాత్రమే కాదు. నిశ్చల సమాజంలో పారిశ్రామికీకరణ, సాంకేతికత, ఆధునిక భావజాలం తీసుకొచ్చిన ఒక బృహత్తర సామాజిక-ఆర్థిక విప్లవం. మారుతున్న ఉపాధి ముఖ ద్వారాలు, విస్తరిస్తున్న మహానగరాలు, విభిన్న సంస్కృతుల కలయికల సమాహారంగా సాగుతున్న ఈ పరివర్తన, భారత్‌ను సంప్రదాయ మూలాల నుంచి ప్రపంచ స్థాయి ఆర్థిక శక్తిగా ఆవిష్కరిస్తున్న తీరును పోటీ పరీక్షార్థులు అర్థం చేసుకోవాలి. అనూహ్యంగా పెరుగుతున్న మెట్రో నగరాలు, ప్రాదేశిక అసమానతల మధ్య సాగుతున్న ఈ ప్రయాణం, దేశ భవిష్యత్తు అభివృద్ధి రేఖను పునర్నిర్వచిస్తున్నాయి. ఆర్థిక వృద్ధికి చోదక శక్తిగా నిలుస్తూనే, మరోవైపు మౌలిక వసతుల కల్పన లాంటి నూతన సవాళ్లను ఎదుర్కొంటున్న భారత పట్టణీకరణ వైవిధ్య ధోరణులపై అవగాహన పెంచుకోవాలి.



పట్టణీకరణ లక్షణాలు

★ ఒక దేశంలో గ్రామీణ జన సముదాయం కంటే, పట్టణ జన సముదాయం పెద్దదిగా ఉంటుంది. ★ పట్టణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కువగా చిన్న కుటుంబాలుగా, విడివిడిగా జీవిస్తుంటారు. ★ ఈ ప్రాంతాల్లో ప్రేమ వివాహాలు, కులాంతర వివాహాలు, విడాకులు సర్వసాధారణం. ★ పేదల మురికి వాడలు, ధనవంతుల విలాసవంతమైన భవనాలు ఒకే చోట ఉండటం ఇక్కడే చూడవచ్చు. ★ పట్టణ ప్రాంతాల్లో సామాజిక చలనశీలత ముఖ్యమైన అంశం, ఒక వ్యక్తి సామాజిక హోదా అతడి పుట్టుక కంటే అతడి యోగ్యత, తెలివితేటలు, పట్టుదల ద్వారా నిర్ణయమవుతుంది. ★ పట్టణ సమాజం భౌతిక వాద సమాజం. ఒక వ్యక్తి ఎలాంటి వాడు అనేదాని కంటే అతడి వద్ద ఏముందో, ఆర్థిక స్థాయి, ఖరీదైన గృహోపకరణాలు లాంటి హోదా అత్యంత ముఖ్యమైనవి. ★ పట్టణ సమాజంలో హేతుబద్ధతకు ప్రాధాన్యం ఎక్కువ. ఇతరులతో వారి సంబంధాలు లాభ, నష్టాల ఆధారంగా ఉంటాయి. ★ నగరాల్లో లౌకిక దృక్పథం.. కులం, మతం, ఆచారాలను నీరు గార్చింది.

పట్టణీకరణ ధోరణులు

పట్టణీకరణ అంటే సంప్రదాయ గ్రామీణ ప్రాంతాలు సామాజిక-ఆర్థిక పరివర్తన ఉన్న పట్టణాలుగా మారే ప్రక్రియ. ఇది మానవ నివాసాలు చెల్లాచెదురుగా ఉండే గ్రామీణ స్థాయి నుంచి కేంద్రీకృత నివాసాలుగా మారే స్థితి. ఇదొక సుదీర్ఘమైన నిరంతర ప్రక్రియ.
◆ పట్టణీకరణ అనేది నిర్మాణాత్మకమైన మార్పు ప్రక్రియ. ఇది సాధారణంగా పారిశ్రామికీకరణతో ముడిపడి ఉంటుంది. నగరాల్లో పెద్ద, చిన్న తరహా పారిశ్రామిక, వాణిజ్య, ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలు కేంద్రీకృతం కావడం, రవాణా, సమాచార రంగాల్లో సాంకేతిక అభివృద్ధి, సాంస్కృతిక వినోద కార్యకలాపాలు పెరగడం వల్ల పట్టణీకరణ జరుగుతుంది. భారత్‌లో ఒక విచిత్రమైన దృగ్విషయం ఏమిటంటే వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రంగం వైపు జనాభా గణనీయంగా మారకుండానే పారిశ్రామికవృద్ధి కనిపిస్తుంది. మొత్తం జనాభాలో పట్టణ జనాభా నిష్పత్తిలో గుర్తించదగిన పెరుగుదల లేకుండానే, పట్టణ జనాభా పెరుగుతుంది. ◆ పట్టణీకరణ అనేది ఒక సాంస్కృతిక, సామాజిక మానసిక ప్రక్రియ. దీనిద్వారా ప్రజల ప్రవర్తనా సరళులు, సంస్థాగత రూపాలు, నగరంలో ఉద్భవించిన ప్రత్యేక ఆలోచనలతో సహ భౌతిక, అభౌతిక సంస్కృతిని పొందుతారు.

జనరల్ స్టడీస్ — ఇండియన్ జాగ్రఫీ

◆ దేశంలో నాలుగు పట్టణీకరణ ప్రక్రియలను చూడొచ్చు.
1) సామాజిక మార్పు ప్రక్రియతో నగరాల్లోని ప్రజల మధ్య, అక్కడి ప్రజలకు, గ్రామాల్లోని ప్రజలకు మధ్య కొత్త సామాజిక సంబంధాలు ఏర్పడటం. 2) రాజకీయవ్యవస్థలో మార్పులతో నగరాల అభివృద్ధి, పతనం. 3) నగర ఆర్థిక పునాదిని మార్చే కొత్త ఉత్పాదక ప్రక్రియల ఆధారంగా నగరాల పెరుగుదల. 4) జీవనోపాధి మార్గంతో పాటు కొత్త జీవనవిధానం కోసం వలస వచ్చేవారి ప్రవాహంతో నగరాలు భౌతికంగా విస్తరించడం.



పట్టణీకరణకు కారణాలు

★ పారిశ్రామికీకరణ ఫలితంగా మెరుగైన ఉపాధి, ఆర్థిక అవకాశాల కోసం ఎక్కువ మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస పోతున్నారు. ★ పట్టణీకరణలో వాణిజ్యం, వ్యాపారం కీలక పాత్ర పోషిస్తాయి. వస్తు, సేవల పంపిణీ; వాణిజ్య లావాదేవీల ఫలితంగా ఆధునిక మార్కెట్ సంస్థలు, వినిమయ వ్యవస్థలు అభివృద్ధి చెంది, పట్టణాలు, నగరాల నిర్మాణాన్ని వేగవంతం చేశాయి. ★ నగరాల్లో ఉండే అనేక రకాల ఉద్యోగ, మెరుగైన జీవన అవకాశాల కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస వస్తున్నారు. ★ ఆధునికీకరణ, సాంకేతిక అభివృద్ధి, అధునాతన కమ్యూనికేషన్, మౌలిక సదుపాయాలు, వైద్య సౌకర్యాలు, జ్ఞానం, ఉదారవాదం మొదలైనవి సంతోషాన్నిస్తున్నాయని నమ్ముతున్నారు. ★ నివాస అలవాట్లు, దుస్తులు, ఆహారం, నమ్మకాలు, జీవనశైలి ప్రజలను నగరాలకు ఆకర్షిస్తున్నాయి.

1901 నాటికి దేశంలో ఒకే ఒక మహానగరం (కోల్‌కతా) ఉంది. 1911 నాటికి ముంబయి కూడా కోల్‌కతా సరసన చేరింది. 1941 వరకు మరో నగరం వృద్ధి చెందలేదు. 1951 తర్వాత మళ్లీ మహానగరాల సంఖ్య పెరిగి దిల్లీ, చెన్నై (మద్రాసు), హైదరాబాదు కలిపి వాటి సంఖ్య అయిదుకు చేరింది. ఆ తర్వాత 1961లో అహ్మదాబాద్, బెంగళూరు, 1971లో కాన్పూర్, పుణె; 1981లో లఖ్‌నవూ, నాగ్‌పుర్, జైపుర్‌లు పెరుగుతూ వచ్చాయి. 1901లో ఒక మిలియన్ ప్లస్ సిటీలు దేశంలో ఉంటే, 2011 నాటికి దేశంలో అవి 53 మిలియన్ ప్లస్ (మెట్రో పాలిటన్)కి చేరుకున్నాయి.

భారతదేశంలో పట్టణీకరణ - ప్రాదేశిక నమూనా



దేశంలో పట్టణీకరణ ప్రాదేశికంగా గణనీయమైన వైవిధ్యంతో ఉంది. పట్టణ కేంద్రాల్లో నివసించే ప్రజల శాతం పరంగా గోవా.. దేశంలోని అత్యంత పట్టణీకరణ చెందిన రాష్ట్రం. నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలు (దిల్లీ, చండీగఢ్, పుదుచ్చేరి, లక్షద్వీప్), నాలుగు రాష్ట్రాల్లో (మిజోరం, తమిళనాడు, మహారాష్ట్ర, గోవా) 40 శాతానికి పైగా జనాభా పట్టణ కేంద్రాల్లో నివసిస్తున్నారు. అదే విధంగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన గుజరాత్, కర్ణాటక లాంటి రాష్ట్రాల్లో, వ్యవసాయ పరంగా అభివృద్ధి చెందిన పంజాబ్ రాష్ట్రంలో మొత్తం జనాభాలో పట్టణ జనాభా 30-40 శాతం మధ్య ఉంది. హిమాచల్‌ప్రదేశ్, సిక్కిం, అస్సాం, బిహార్, ఒడిశాలు దేశంలో అతితక్కువ పట్టణీకరణ ఉన్న రాష్ట్రాలు. ఇక్కడ 15 శాతం కంటే తక్కువ జనాభా, పట్టణ జనాభాకు చెందింది. దేశంలో పట్టణ జనసాంద్రత అధికంగా ఉన్న రాష్ట్రాల్లో మహారాష్ట్ర (14.36%) ముందు వరుసలో ఉంది. తర్వాత ఉత్తర్‌ప్రదేశ్ (12.07%), తమిళనాడు (9.61%), పశ్చిమ బెంగాల్ (7.84%), ఆంధ్రప్రదేశ్ (7.27%)లు ఉన్నాయి. ఇవి దేశంలో మొత్తం పట్టణ జనాభాలో సగానికి పైగా (51%) ఉన్నాయి. మధ్యప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, దిల్లీ, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో ప్రతి రాష్ట్రం దేశం మొత్తం పట్టణ జనాభాలో సుమారు 4.7 శాతాన్ని కలిగి ఉంది. వీటి మొత్తం దేశంలోని పట్టణ జనాభాలో సుమారు 28 శాతంగా ఉంది. మొత్తం ఆ 10 రాష్ట్రాలు దేశ పట్టణ జనాభాలో 80 శాతాన్ని కలిగి ఉన్నాయి. సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మిజోరం, త్రిపుర, హిమాచల్‌ప్రదేశ్, గోవా, మణిపుర్, మేఘాలయ లాంటి రాష్ట్రాలు కలిపి దేశం మొత్తం పట్టణ జనాభాలో 1.5 శాతం కంటే తక్కువ.



రచయిత: డాక్టర్ గోపగోని ఆనంద్

నేటి నుంచి పవిత్రోత్సవాలు

అంతర్వేది, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో నేటి నుంచి ఈనెల 23 వరకు పవిత్రోత్సవాలు జరగనున్నాయి. ఏర్పాట్లను ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నాగవరప్రసాద్ పరిశీలించారు. ఆలయ బేడా మండపంలో హోమ గుండాలు ఏర్పాటు చేశారు. అహోబిలం లక్ష్మీనరసింహుడి క్షేత్రం నుంచి పవిత్రాలను ఆలయానికి తెచ్చారు. ● నేడు సాయంత్రం 6.30 గంటలకు ఉత్సవాలు ప్రారంభమవుతాయి. విష్వక్సేన పూజ పుణ్యాహవచనం చేసి స్వామివారికి, పవిత్రాలకు ప్రత్యేక పూజలు జరుగుతాయి. ● 21, 22న ప్రాయశ్చిత్త హోమాలు, తిరుమంజన సేవలు జరుగుతాయి. ● 23న మహాశాంతి హోమం, పూర్ణహుతి, స్వామివారికి గ్రామోత్సవం, పవిత్రాల పంపిణీ జరుగుతుంది.

మనోహరం.. వెంకన్న రూపం


అంబాజీపేట శివారు కొర్లపాటి వారిపాలెంలో ఉన్న భూసమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని శనివారం వివిధ రకాల పువ్వులతో అందంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు పాణింగపల్లి నర్సిబాబు ఆధ్వర్యంలో చేసిన ఈ అలంకరణ భక్తులకు విశేషంగా ఆకట్టుకుంది. శ్రీవారిని భక్తులు అధికంగా దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. – న్యూస్‌టుడే, అంబాజీపేట



అంబాజీపేటలోని వేంకటేశ్వరస్వామి

ఆలయాల్లో హైకోర్టు న్యాయమూర్తి పూజలు

అంతర్వేది, మామిడికుదురు, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నాగవరప్రసాద్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. వేదాశీర్వచనం పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. న్యాయమూర్తికి స్వామివారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని ఆలయ ఏసీ అందజేశారు. ✦ అప్పనపల్లి బాలబాలాజీస్వామిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. హరినాథ్ దంపతులు దర్శించుకున్నారు. తహసీల్దార్ సీఎస్ రాజు, ఆలయ అధికారులు ఆయన వెంట ఉన్నారు.



న్యాయమూర్తికి స్వామివారి చిత్రపటాన్ని అందిస్తున్న ఆలయ ఏసీ

అంతర్వేది స్వామిని దర్శించుకున్న న్యాయమూర్తి

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారిని ఉమ్మడి జిల్లాల ప్రిన్సిపల్ జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారికి పూజలు చేశారు. వేదాశీర్వచనం పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ సీనియర్ అసిస్టెంట్ పితాని రాంబాబు న్యాయమూర్తికి స్వామివారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందించారు.



న్యాయమూర్తికి స్వామివారి చిత్రపటాన్ని అందిస్తున్న ఆలయ అధికారి

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి : పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003.
Ph : 0891 - 2739126, Mobile : 98482 49289, E-mail: sbi.10077@sbi.co.in

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జి. నాగేశ్వరరావు, మొబైల్ నెం.97045 57261

Appendix – IV – A
[See Proviso to rule 8(6)]

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి **ఋణగ్రహీత:** మెస్సర్స్ గీతాంజలి ఫిల్లింగ్ స్టేషన్, **ప్రొప్రయిటర్: శ్రీ మొనువర్తి శ్రీనివాస్,** డి.నెం.1-138, ఎస్సార్ పెట్రోల్ బంకు, అల్లవరం గ్రామం, అల్లవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా-533217. **శ్రీ మొనువర్తి శ్రీనివాస్,** తండ్రి: శ్రీ ఎం.ఆదినారాయణ చౌదరీ, డి.నెం.1-138, ఎస్సార్ పెట్రోల్ బంకు దగ్గర, అల్లవరం గ్రామం, అల్లవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా-533217. **శ్రీమతి మొనువర్తి మంగాదేవి,** భర్త: శ్రీ మొనువర్తి శ్రీనివాస్, డి.నెం.1-138, అల్లవరం గ్రామం, అల్లవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా-533217 వారు **డిమాండ్ నోటీసు ప్రకారం (డిమాండ్ నోటీసు జారీ చేసిన తేది.07.04.2021) తేది.07-04-2021** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.1,77,91,187/-** (అక్షరాల ఒక్క కోటి డెబ్బై ఏడు లక్షల తొంభై ఒక్క వేల నూట ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి మరియు **ప్రస్తుత బకాయి మొత్తము తేది.17.09.2026 నాటికి రూ.2,18,44,591/-** (అక్షరాల రెండు కోట్ల పద్దెనిమిది లక్షల నలభై నాలుగు వేల అయిదు వందల తొంభై ఒక రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచే **భౌతిక స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఎటువంటి ప్రత్యామ్నాయం లేకుండా" పద్ధతిపై" తేది.07-10-2026న** విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) / డైరెక్టర్స్ / తనఖాదారులకు ఇందుమూలముగా సూచించటమైనది.

బిడ్డర్లు వేలం తేదీకి ముందే https://baanknet.com/eauction-psb/x-login లో అనుసరించే విధానం ప్రకారం, అవసరమైన KYC పత్రాలు మరియు రిజిస్ట్రేషన్ ఫీజును సమర్పించి, అదే లింక్ https://baanknet.com/eauction-psb/x-login ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

బహిరంగ ఇ-వేలం తేదీ & సమయం : 07-10-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (ప్రతీ బిడ్‌కు 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో)

ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు ధర (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)	తనిఖీ తేది మరియు సమయం
ఆస్తి నెం-1: శ్రీమతి మొనువర్తి మంగాదేవి, భర్త: శ్రీ ఎమ్. ఆదినారాయణ చౌదరి గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: తూర్పు గోదావరి జిల్లా, అల్లవరం సబ్ రిజిస్ట్రీ, అల్లవరం మండలం, అల్లవరం గ్రామం, అల్లవరం గ్రామ పంచాయితీ, ఆర్‌యస్ నెం.304/2లోని మొత్తం ఎ.5.95 సెంట్ల విస్తీర్ణంలో ఎ.0.77 సెంట్లు లేదా 3,726.8 చ॥గ॥ల ఖాళీ స్థలం అన్ని ఈజిమెంటరీ హక్కులు, నీరు, వనరులు మొ॥ వాటితో గల యావత్తు ఆస్తి రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.990/2006, తేది.08-11-2006 ప్రకారం శ్రీమతి మొనువర్తి మంగా దేవి, భర్త: శ్రీ యం.ఆదినారాయణ చౌదరి గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** మొనువర్తి శ్రీనివాస్, మొనువర్తి చిన వీరాస్వామి గార్ల భూమి, **ఉత్తరం :** మొనువర్తి సూర్యనారాయణ గారి భూమి, **పడమర:** మొనువర్తి ఆదినారాయణ చౌదరి గారి భూమి, **దక్షిణం :** యల్లమెల్లి శంభో చంద్రబోస్ గారి భూమి.	67,00,000/-	6,70,000/-	25,000/-	21-09-2026 నుండి 06-10-2026 వరకు, ఉ॥10 గం॥ల నుండి సా॥ 04. గం॥ల వరకు
ఆస్తి నెం-2: శ్రీ మొనువర్తి శ్రీనివాస్, తండ్రి : శ్రీ ఎమ్. ఆదినారాయణ చౌదరి గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: తూర్పు గోదావరి జిల్లా, అల్లవరం సబ్ రిజిస్ట్రీ, అల్లవరం మండలం, అల్లవరం గ్రామం, అల్లవరం గ్రామ పంచాయితీ, ఆర్‌యస్ నెం.304/2లోని మొత్తం ఎ.1.04 సెంట్లు లేదా 5,033.6 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం అందు క్రింది మరియు మొదటి అంతస్తులతో కూడిన ఆర్‌సిసి రూఫ్ నివాస భవనం అన్ని ఈజిమెంటరీ హక్కులు, నీరు, వనరులు మొ॥ వాటితో గల యావత్తు ఆస్తి రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.298/2001, తేది.06-06-2001 ప్రకారం శ్రీ మొనువర్తి శ్రీనివాస్, తండ్రి: శ్రీ యం.ఆదినారాయణ చౌదరి గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** దేవగుప్తం రోడ్డు, **దక్షిణం:** గవర్నమెంట్ స్థలం, **పడమర:** గవర్నమెంట్ స్థలం, **ఉత్తరం:** మొనువర్తి చిన వీరాస్వామి గారి భూమి.	2,25,00,000/-	22,50,000/-	25,000/-	21-09-2026 నుండి 06-10-2026 వరకు, ఉ॥10 గం॥ల నుండి సా॥ 04. గం॥ల వరకు

ఎన్‌కంబరెన్స్ (జంఝాటములు): అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, బ్యాంకుకు ఎటువంటి ఎన్‌కంబరెన్స్ ఉన్నట్లు నివేదించబడలేదు. బిడ్ సమర్పించడానికి ముందే, వేలానికి ఉంచిన ఆస్తుల ఎన్‌కంబరెన్స్, టైటిల్ (యాజమాన్య హక్కులు) మరియు సదరు ఆస్తిపై ప్రభావం చూపే క్లెయిమ్‌లు/ హక్కులు / బకాయిల గురించి వేలంలో పాల్గొనబోయే బిడ్డర్లు స్వంతంగా స్వతంత్ర విచారణలు చేసుకోవాలి. ఈ ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఎటువంటి నిబద్ధతను గానీ లేదా ప్రాతినిధ్యాన్ని గానీ కలిగి ఉండదు మరియు కలిగి ఉన్నట్లు పరిగణించబడదు. బ్యాంకుకు తెలిసినా లేదా తెలియకపోయినా, ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్‌కంబరెన్స్‌తో కలిపి ఈ ఆస్తులు విక్రయించబడుతున్నాయి. ఎలాంటి మూడవ పక్షం (మూడవ పార్టీ) క్లెయిమ్‌లు/ హక్కులు / బకాయిలకు అధీకృత అధికారి లేదా సెక్యూర్డ్ క్రెడిటార్‌లు ఏవిధంగానూ బాధ్యత వహించరు. TDS / GST / ఇతర పన్నులను కొనుగోలుదారుడే భరించాలి. అలాగే వర్తించే స్టాంప్ డ్యూటీలు / అదనపు స్టాంప్ డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు మొదలైనవాటిని, మరియు అన్ని రకాల చట్టబద్ధమైన / చట్టబద్ధంకాని బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్మెంట్ ఛార్జీలు, ఫీజులు మొదలైన వాటిని కూడా కొనుగోలుదారుడే భరించాల్సి ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & **టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID :** support.baanknet@psballiance.comను లేదా **CM/Case Lead Officer Mob.No.97045 57261 & City Case Officer Mob.No.98482 49289** వారిని సంప్రదించవచ్చును.

ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ.50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/ కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో **1% TDS** ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ **TDS** సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.

తేది:17-09-2026, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పరిసరాల శుభ్రతపై దృష్టి పెట్టాలి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: నివాసాలు, కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకునేలా ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించాలని డీఆర్వో సుబ్బారావు అధికారులను ఆదేశించారు. శనివారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణ పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రతకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కలెక్టరేట్ ఏవో నాగలక్ష్మమ్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టరేట్ అధికారులు

‘అంబర్ గ్రిస్’పై అటవీశాఖ అధికారులకు లేఖ

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: ఎస్.యానాం తీరంలో ఉపాధి శ్రామికులకు దొరికిన అరుదైన రాయి (అంబర్‌గ్రిస్)పై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. ముగ్గురు మహిళల వద్ద ఆ రాయికి సంబంధించిన ముక్కలను శుక్రవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన వారి వద్ద ఉన్న ముక్కలను రెండురోజుల్లో అందజేయాలని కోరినట్లు ఉప్పలగుప్తం ఎస్సై జానీభాషా తెలిపారు. ఈ పదార్థం గురించి పూర్తి వివరాలు తెలుసుకునేందుకు అటవీశాఖ అధికారులకు లేఖ రాసినట్లు ఎస్సై తెలిపారు. సోమవారం వారు వచ్చి నమూనాలను పరిలీంచిన తర్వాత కొంత స్పష్టత వచ్చే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

వేదాలకు నిలయం కోనసీమ

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: సాకుర్రులోని రాణి హయగ్రీవ అవధాని వేదశాస్త్ర పరిషత్తు, ఆత్రేయ మహర్షి వేదశాస్త్ర పరిషత్తు ఆధ్వర్యంలో వార్షిక వేదశాస్త్ర మహాసభను శనివారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ ఛైర్మన్ జస్టిస్ బి. శివశంకర్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కోనసీమలో అనాదిగా వేదం పరిఢవిల్లుతోందన్నారు. వేదాలకు పుట్టిల్లుగా ఉన్న కోనసీమలో ఇలాంటి వేదసభలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గుల్లపల్లి దత్తాత్రేయ ఘనాపాటి, విశ్వనాథగోపాలకృష్ణ, వడ్లమాని సుబ్రహ్మణ్య, దువ్వూరి ప్రకాశ అవధానులు, చిన్న ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.



మహాసభకు హాజరైన జస్టిస్ శివశంకర్ రావు

సముద్రంలోకి వేటకు వెళ్లొద్దు

అల్లవరం, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో సముద్రం అల్లకల్లోలంగా ఉన్న నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని మెరైన్ సీఐ ఎంవీఎస్ఎన్ మూర్తి సూచించారు. వాతావరణశాఖ అధికారుల సూచనల ప్రకారం ఉత్తర అండమాన్ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడి రానున్న మూడు నాలుగు రోజుల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందన్నారు. సముద్రంలో ఉన్నవారంతా వీలైనంత త్వరగా తీరానికి వచ్చేందుకు ప్రయత్నించాలని కోరారు.

భట్నవిల్లిలో బాల్య వివాహం నిలుపుదల

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: భట్నవిల్లిలో బాల్య వివాహాన్ని అధికారులు శనివారం అడ్డుకున్నారు. అంబాజీపేట మండలం మొసలపల్లికి చెందిన 16 ఏళ్ల బాలికకు భట్నవిల్లికి చెందిన 23 ఏళ్ల యువకుడితో ఓ చర్చిలో వివాహం జరుగుతున్నట్లు 1098 టోల్‌ఫ్రీ నంబరుకు సమాచారం అందడంతో జిల్లా ప్రాజెక్టు సమన్వయకర్త బి.శ్రీనివాసరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, స్వర్ణ గ్రామ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాల్య వివాహం చేయడం వల్ల కలిగే ఇబ్బందులను వివరించారు. కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి చట్టబద్ధమైన వయసు వచ్చే వరకు వివాహం జరిపించబోమని అంగీకారపత్రం తీసుకున్నారు.

కృత్యాధార బోధనపై దృష్టి పెట్టాలి: డీఈవో

పామర్రు, న్యూస్‌టుడే: కృత్యాధార బోధనపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారి డా. షేక్ మహబూబ్ బాషా సూచించారు. శనివారం దంగేరులో ప్రాథమిక పాఠశాలలు, కె.గంగవరంలో జరిగిన భౌతికశాస్త్ర అసిస్టెంట్ల సముదాయ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. పాఠశాల సముదాయ సమావేశాల విధానం మారిన తరువాత సత్ఫలితాలు వస్తున్నాయన్నారు. హాజరు శాతం కూడా బాగా పెరిగిందన్నారు. విద్యార్థుల అభ్యసన స్థాయిల్లో మెరుగదల, బోధనా పద్ధతులు, మూల్యాంకన విధానాలు, ఫలితాల విశ్లేషణ, తరగతి గదిలో బోధనలో ఉపాధ్యాయులకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి వేదికగా మారాయన్నారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి పి. రామలక్ష్మణమూర్తి, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు గుణ్ణం శ్రీనివాసు, జీవీఎస్ సుబ్రహ్మణ్యం, ఐఈఆర్టీ జిల్లా సమన్వయకర్త ఎం.సత్యనారాయణ,. ఏఎంవో పిల్లి రాంబాబు, ఎంఈవో సీహెచ్. ఆంజనేయులు, ఆప్‌కాస్ట్ జిల్లా సహాయ సమన్వయకర్త ప్రక్కి. వీరబ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.



దంగేరు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో